విలేకరులు కావలెను

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
R N I No. APTEL/2012/53127

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143

TELANGANA VANI TELUGU DAILY

తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

R N I No. APTEL/2012/53127

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA

ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 115 | ఆదివారం 23. 8. 2026 | ఎడిటర్ः జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టండి

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

- తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఇవాళ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో సమావేశం
- తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చ
- యువ పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
- స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాల నిర్ణయం
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలి
- ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం
- హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న 'తెలంగాణ రైజింగ్' లక్ష్యం

హైదరాబాద్ తెలంగాణ వాణి)

హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఇవాళ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా యువ పారిశ్రామిక వేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వా మ్యం కోరారు. స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొం దిం చుకోవాలని ఇరు వర్గాల నిర్ణయం తీసుకున్నాయి. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా సీఎం కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబా ద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట గారు, 'ప్రూగల్ ఏఐ' కో-చైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలం గాణలో ఉన్న అవకాశాలపై వారు ప్రత్యేకంగా సాను కూలంగా స్పందించారు. హైదరా బాద్‌లో విద్యా కార్య క్రమాలు నిర్వహించడం, సంయు క్తంగా పరిశోధనలు చేపట్టడం, యువ పారిశ్రామిక వేత్తలకు అవసరమైన ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించడం వంటి అంశాల్లో భాగస్వామ్యానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి. ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో తెల ంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూప నున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న 'తెలంగాణ రైజింగ్' లక్ష్యానికి ఈ సమావేశం మరింత బలం చేకూర్చనుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, రంజన్ పాల్గొన్నారు.





ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఓట్లడిగే ప్రసక్తే లేదు

- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి..
- నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలన
- గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందజేత
- నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని ఆదేశం
- రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు
- కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మాణం

నేనేం తప్పుగా మాట్లాడలేదు

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో డీపీసీ షోకాజ్ నోటీసులు
- తానేం తప్పుగా మాట్లాడలేదని లేఖ
- "ఏ రోజూ నేను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు.
- ఎవరిపైనా అనుచిత వ్యాఖ్యలు చేయలేదు.
- రెండున్నరేళ్లుగా కార్యకర్తల ఆవేదనను వ్యక్తంచేశా.
- స్థానిక ఎమ్మెల్యే వ్యవహారం ఒంటెద్దుపోకడలా ఉంది.
- నేతలు, కార్యకర్తలు పడుతున్న ఆవేదననే తెలిపా.
- పార్టీకి నష్టం కలిగించేవారిని ప్రశ్నించడమే నా ఉద్దేశం.



గంజాయి దందాకు హైవేలే అడ్డాలు ?

- నిరుద్యోగ యువతే గంజాయి ఫెడ్లర్ల టార్గెట్!
- యువతపై ప్రత్యేక నిఘా అవసరం

ఉమ్మడి నిజామాబాద్, ఆగస్టు 22, టీఎన్ రమేష్

(తెలంగాణ వాణి స్పెషల్ కరస్పాండెంట్)

ఒక కాలంలో సాధు, సంతులు ఏకాగ్రత, ఏకాంత ధ్యానం కొరకై వినియోగించిన, (సిద్ధాంతం) గంజాయిని, నేటి రోజుల్లో విద్యార్థులు, యువత మొదలు రిటైర్డ్ ఉద్యోగి వరకు, మత్తు కోసం వినియోగించడం సమాజానికి పట్టిన చీడల మారింది. కోట్లాది రూపాయలతో ముడిపడి ఉన్న ఈ అక్రమ దందాలో స్మగ్లర్లకు అండదండలు అందిస్తున్న వారు ఎవరు. ఈ డ్రగ్స్ ఈ మత్తు పదార్థాలతో, ప్రతి ఏట యాక్సిడెంట్ల రూపంలో మత్తులో ఉన్నవారు తాము చస్తూ, ఇతరులను సైతం యమపురికి పంపుతున్నారనే అపవాదు ఉంది. గంజాయి మత్తును జీర్ణించుకోలేక, గంజాయి, గుల్ఖారం, అల్ఫాజోలం నిషాలో బుర్ర బద్దలు అవుతు, మైకంలో మహిళాలు, విద్యార్థినిలు, యువతుల పట్ల వ్యసన పరుల తీరు శాపంగా మారింది అని వాపోతున్నారు ఉమ్మడి జిల్లాల ప్రజలు. సరదాగా అలవాటైన నిషేధిత గంజాయి మత్తు, యువత, విద్యార్థుల, తో పాటు వారి కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తున్నది. ఇది వారి తప్పు కాదు, ప్రభుత్వాల తప్పు కాదు, అధికారుల తప్పు అసలే కాదు! మరి తప్ప ఎవరిది? కేవలం ఒకే ఒక్క శాఖ ఎక్సైజ్ శాఖ. ఆ శాఖ లో గౌరవప్రదమైన హోదాలో ఉండి, ప్రభుత్వం నుండి అన్ని విధాల జీతభత్యాలు, గౌరవాన్ని పొందుతూ, కంచె మేసిన చేను వలె, కొందరు లంచాల కొరకు, స్వార్థంతో, యావత్తు ఎక్సైజ్ శాఖకు మాయని మచ్చల మారారని సర్వత్రా విమర్శలు నెలకొన్నాయి. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలలో ఆ శాఖ లోని లంచఅవతారూల స్వార్థం, యావత్తు ఎక్సైజ్ వ్యవస్థ దిగజారిపోతున్న తీరు ప్రజలను విస్మయానికి గురి చేస్తున్నది. పేరుకే కేసుల నమోదు. అసలు సూత్రధారుల వెనుక ఆ శాఖ అధికారుల చెయ్యి ఉందని విమర్శలు సైతం సొంతగూటి నుండి లేకపోలేదు. ప్రతి జిల్లాలో వేళ్లపై లెక్కపెట్టే విధంగా ఉన్న ఎక్సైజ్



శాఖలోని (లంచావతారూలు) కొందరు యావత్తు శాఖనే బదనాం చేస్తున్నరూ. అనే ఆరోపణలు అనేకంగా వినిపి స్తున్నాయి. వీరి విషయం పై పైస్థాయి అధికారులకు తెలియదా!! అంటే, తెలుసుననే చెబుతున్నారు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల ప్రజలు. కల్తీ కళ్ళు కేటుగాళ్లు అందించే కాసుల కొరకు, డైజోఫామ్, క్లోరోఫామ్, అల్ఫాజోలం వ్యాపారుల నుండి ప్రతి నెల ఇచ్చే మామూళ్లతో, అవినీతికి అలవాటు పడ్డ ఆ అధికారులు, స్వార్థపరులై, స్మగ్లర్లతో మీలాకత్ కావడం, అటు ప్రజలకు, ఇటు పై అధికారులకు మింగుడు పడకుండా ఉన్నదని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తమకేం కావాలో, పై వారికి ఏంత ఇవ్వాలో ఈ లంచావతారులే నిర్ణయిస్తారట. ప్రతినెల ఏ స్మగ్లర్ నుంచి ఎంత మొత్తంలో వస్తుంది, అనే విషయం వంటబట్టినవారు దర్జాగా జనార్ధనే దేయంగా డ్యూటీలు నిర్వహిస్తున్నారట. దీంతో నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాలలో, ప్రోటోకాల్ పేరిట పైనుంచి కింది వరకు, అంతా అవినీతిమయమైందని ప్రజలు విమర్శిస్తున్నారు. బ్రతక నేర్చిన బడా బాబులు కొందరు, కష్టపడకుండానే కార్లలో తిరుగుతూ, కల్తీ దందాను కొనసాగిస్తున్నారని, తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. స్మగ్లర్లు గుల్ఖారం, అల్ఫాజోలం, కల్తీ కళ్ళు తయారీ దందాకు, కావలసిన ముడి సరుకులు అందజేస్తూ, దర్జాగా లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్న వారి వెనక ఉన్నది, ఎక్సైజ్ శాఖ లోని అ అధికారులేనని తెలిసి, ముక్కున వేలుసుకుంటున్నారు ఉమ్మడి జిల్లాల ప్రజలు. దబ్బు కొడితే చాలు అది కల్తీ కళ్ళు ముడిసరుకైన, లేక గంజాయి అక్రమ రవాణా అయిన ఆ శాఖ లోని అధికారులు పచ్చ జెండా ఊపుతారనే విమర్శలు నానాటికి పెరిగిపోతున్నాయి. దీంతో రాష్ట్ర పోలీసు శాఖ అధికారులు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పోలీసు ప్రధాన అధికారులు ఎన్ని రకాలుగా గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని చూస్తున్నప్పటికీ, అటు కల్తీ కల్లు ముస్తేదారుల నుండి, ఇటు గంజాయి స్మగ్లర్ల నుండి లంచాలకు మరిగిన కొందరు, సాటి ఎక్సైజ్ శాఖ లోనీ, అక్రమ సంపాదనకు అలవాటు పడిన, అక్రమార్కుల తీరుతో, అనుకున్న స్థాయిలో పోలీసు అధికారులు, అక్రమ గంజాయి రవాణాను అనిచి వేయలేకపోతున్నారని, విమర్శలు సైతం ఉభయ జిల్లాల ప్రజలనుండి వినిపిస్తున్నాయి. ఎవరు ఎక్కడినుండి ఎక్కడికి అక్రమ సరుకు రవాణా చేస్తున్నారని, స్మగ్లర్ల వివరాలు ఆ శాఖ వారికి తెలిసినవే. గ్రామాలు చిన్నవే కానీ, హైవే రహదారులు ఆనుకొని ఉండడంతో, చలిచప్పుడు కాకుండా గంజాయి, గుల్ఖారం, ఆల్ఫాలోలం లాంటి, మత్తుపదార్థాలను, (కల్తీ కల్లు) మాముల ముసుగులో కార్లలో స్మగ్లింగ్ చేస్తున్నారని విశ్వాసనీయ సమాచారం. కాసులు అందిస్తూ ఉంటే చాలు. తాము మీ వెంటే అంటూ అన్నం పెట్టే శాఖకు సున్నం పెట్టి సమస్త వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్న అక్రమార్కులు. పోలీసు శాఖ అధికారులతో సమన్వయంగా విధులు నిర్వహిస్తూనే, ముందస్తు సమాచారాన్ని స్మగ్లర్లకు అందించడంతో, చాలాసార్లు సరుకు దొరికిన, దొంగ దొరకలేదనే చందంగా మారింది విషయం. ఎవరెవరు ఏ పరిధిలో తమ జేబులు నింపుకుంటున్నారో, ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు అర్థమయ్యేలా, అక్రమ దందా చేస్తున్న వారి వివరాలతో రేపటి సంచికలో మళ్లీ కలుద్దాం!



రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం


- అందుకే సీఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ

2

పత్రికా స్వేచ్ఛ...ప్రజాస్వామ్య మనుగడకు కీలకం

- విమర్శలను స్వీకరించే ధైర్యం ప్రభుత్వాలకు ఉండాలి,
- డిజిటల్ యుగంలో జర్నలిస్టుల అసలైన ఆస్తి 'విశ్వసనీయత'
- జిల్లా రిపోర్టర్లు ప్రభుత్వానికి అత్యుత్తమ 'ఎర్లీ వార్నింగ్ సిస్టమ్'
- 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్' ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





ఆరోగ్యం బాలేకపోతే.. చాట్‌జీపీటీలో వెతికేస్తున్నారు..

- రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- అలా చూసుకునేవారి సంఖ్య దేశంలో రోజురోజుకీ పెరుగుతోంది
- "ఆరోగ్యంపై అవగాహన ఎంచుకోవడం మంచి పరిణామం

గచ్చిబౌలిలో ఏడంతస్తుల భవనం కూలీ ఇద్దరు మృతి

- శిథిలాల కింద నుంచి వారి మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికి తీత
- నాలా పక్కనే 50 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టిన ఈ భవనం
- ఈ ఘటనలో మృతులను మధ్యప్రదేశ్‌కు చెందిన టైల్స్ కార్మికులు మృతి
- ఈ ఘటనలో ఆ అపార్ట్‌మెంట్‌లో ఇద్దరు వృద్ధులు గాయపడ్డారు.
- జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి
- నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని పలువురు ఆరోపణలు
- ఈ భవనం నిర్మాణం చేస్తున్న బిల్డర్ సాజిద్ కోసం పోలీసులు గాలింపు



మత్స్యకారుల సొసైటీలకు ప్రభుత్వ సహకారం అందించాలి

- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి



జగిత్యాల, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
మత్స్యకారుల సహకార సంఘాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి కోరారు. రాయికల్, చెర్లకొండాపూర్ మత్స్య సహకార సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు శనివారం జగిత్యాలలో జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా, ఆయన వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలపై మత్స్యకారులకు హక్కులు కల్పించడంతో పాటు సకాలంలో నాణ్యమైన చేపనారు పంపిణీ చేయాలని కోరారు. జగిత్యాల జిల్లాలోని అన్ని చెరువులకు వాటి విస్తీర్ణానికి అనుగుణంగా చేపనారు, నిధులు అందించాలని సూచించారు. అలాగే చెరువుల ఆక్రమణలను అరికట్టి, అక్రమాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని, మత్స్యకారుల సొసైటీలకు చెరువులపై పూర్తి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-- అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



జగిత్యాల, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపడుతున్న రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. శనివారం ధర్మపురి, బీర్‌పూర్ మండలాల్లోని గాదెపల్లి, డొంకేశ్వర్, మోతీనగర్ గ్రామాల్లో జరుగుతున్న నాన్ కెడస్ట్రాల్, ఎంజాయ్‌మెంట్ రీ సర్వే పనులను ఆమె పరిశీలించారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామ సరిహద్దులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్ధారించి, రైతుల వారీగా భూముల రీ సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం తొలిదశలో జగిత్యాల జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వేకు ఆదేశించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల రూరల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
కోరుట్ల నియోజకవర్గంలో మంజూరైన అభివృద్ధి పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఈజీఎస్ కింద సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ, వీవో భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్, అవసరమైన టాయిలెట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ రావుల



వనపర్తి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
శ్రావణ మాసం సందర్భంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి శనివారం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు శేషవస్త్రంతో సన్మానం చేశారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు రావుల తెలిపారు. అనంతరం వనపర్తి మండలం పెద్దగూడెం శివారులోని తిరుమలయ్య గుట్టపై స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. తిరుమలయ్య గుట్టను భవిష్యత్తులో పర్యాటక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ బండారు సుజాతమ్మ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆల్ప్రాజోలం అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం

- **డ్రగ్స్ అక్రమ వ్యాపారంతో కూడబెట్టిన రూ.5.15 కోట్ల ఆస్తులు జప్తు**
- **అంతర్రాష్ట్ర తయారీ, సరఫరా నెట్‌వర్క్‌పై పకడ్బందీ దర్యాప్తు**



నిజామాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల అక్రమ తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై నిజామాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాలతో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్ పర్యవేక్షణలో బోధన్ రూరల్ సీఐ డి. విజయ్‌బాబు ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో అంతర్రాష్ట్ర డ్రగ్ నెట్‌వర్క్‌ను గుర్తించారు.గత ఏడాది బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆల్ప్రాజోలం తయారీ, సరఫరాకు పాల్పడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి, వారి నుంచి 2.5 కిలోల ఆల్ప్రాజోలం, రూ.2.50 లక్షల నగదు, కారు, 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో లభించిన సమాచారంతో మహారాష్ట్రలోని సతారా పారిశ్రామిక ప్రాంతంలో ఎరువుల తయారీకి అనుమతులు పొంది అక్రమంగా ఆల్ప్రాజోలం తయారు చేస్తున్న ఫ్యాక్టరీని గుర్తించారు. అక్కడ సుమారు 30 కిలోల ఆల్ప్రాజోలం, రూ.12 లక్షల నగదు, ఫోర్డ్ కారును స్వాధీనం చేసుకుని ఫ్యాక్టరీని సీజ్ చేశారు.అక్రమ డ్రగ్ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులపై కూడా పోలీసులు చర్యలు చేపట్టారు. మహారాష్ట్రలోని పుణే, సతారా, అహ్మద్‌నగర్ జిల్లాల్లో నిందితులు, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను సేకరించి సుమారు రూ.5.15 కోట్ల విలువైన 9.06 ఎకరాల వ్యవసాయ భూమి, 1,370 చదరపు గజాల స్థలాలు, కెమికల్ ఫ్యాక్టరీ, నాలుగు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, బ్యాంకు ఖాతాల్లోని రూ.27 లక్షల నగదును జప్తు చేశారు. చిన్నూ చట్టంలోని సెక్షన్ 68ఖీ(2) ప్రకారం సంబంధిత అధికారులు జప్తు ఉత్తర్వులు జారీ చేశారు.కేసు దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సుమారు 20 మంది వ్యక్తుల మొబైల్ సమాచారాన్ని విశ్లేషించినట్లు సీపీ తెలిపారు. డ్రగ్స్ ద్వారా అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేయడంతో పాటు, మొత్తం డ్రగ్ నెట్‌వర్క్‌పై ఆర్థిక దర్యాప్తు కొనసాగిస్తామని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీపీ పి. సాయి చైతన్య సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 112కు సమాచారం అందించాలని కోరారు. కేసు ఛేదించడంలో కీలకంగా పనిచేసిన బోధన్ రూరల్ సీఐ డి. విజయ్‌బాబు, పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు.

కాంగ్రెస్ ఓబీసీ కమిటీ ఏర్పాటుపై కసరత్తు

డీసీసీ అధ్యక్షురాలు ప్రసన్న దేవిని కలిసిన ఓబీసీ అబ్జర్వర్లు



చుంచుపల్లి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఓబీసీ కమిటీ ఏర్పాటు కోసం కసరత్తు ప్రారంభమైంది. శనివారం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ప్రసన్న దేవిని టీపీసీసీ ఓబీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అబ్జర్వర్లు కలిశారు.టీపీసీసీ ఓబీసీ చైర్మన్ ఆదేశాల మేరకు జిల్లాలో నూతనంగా ఓబీసీ కమిటీని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో, జిల్లాలోని వివిధ మండల స్థాయి, డివిజన్ స్థాయి, పట్టణ స్థాయి, నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా కమిటీలో పనిచేయాలని ఆసక్తి ఉన్నవారు ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ జిల్లా అబ్జర్వర్లు అనిల్ కుమార్, పిండ్రాల రాందాసు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్, డీసీసీ కమిటీ సభ్యులు పెద్దబాబు, శేఖర్, జానీ పాషా, నాగార్జున తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ప్రెస్ క్లబ్‌లో షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలు



కొత్తగూడెం, ఆగస్టు 22 (తెలంగాణ వాణి)
కొత్తగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు, అమరుడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌లో షోయబుల్లా ఖాన్ చిత్రపటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో షోయబుల్లా ఖాన్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పాత్రికేయ రంగంలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత నేటి జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సాక్షి స్టాఫర్ గోవింద్, ఐన్యూస్ ఇన్ పుట్ ఎడిటర్ నవీన్, వెలుగు స్టాఫర్ రాజేందర్, మన తెలంగాణ స్టాఫర్ సత్య ప్రకాష్, విజన్ ఆంధ్ర స్టాఫర్ ఉమాకాంత్, వుదయం స్టాఫర్ జీవన్, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, జునుమాల రమేష్, రెశ్వంత్ పండుగ, రిపోర్టర్స్ ఏర్పుల సుధాకర్, కొండా జంపన్న, కవటం శ్రీనివాస్, కోల కుమార్, బిగ్ టీవీ నాగేశ్వరావు, సీవీఆర్ రమేష్, అష్టల్ పఠాన్ పాల్గొని షోయబుల్లా ఖాన్ సేవలను స్మరించుకున్నారు.



అమ్మవారికి రూ.30 వేల విలువైన వింజామర సమర్పణ

అచ్చంపేట, ఆగస్టు 22 (తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి):
అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారికి స్థానికులు సంబు రాజేశ్వరి, చంద్రశేఖర్ దంపతుల కుమార్తె దివ్య సాయి మొక్కు తీర్చుకున్నారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం లభించిన సందర్భంగా తొలి నెల జీతంతో రూ.30 వేల విలువైన వింజామరను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దివ్య సాయిని అభినందించి, అమ్మవారి కృపా కటాక్షాలు కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



ములుగు, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం ములుగు జిల్లాలోని పాలంపేట, చల్వాయి పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై బీఎల్ఓలతో సమీక్షించారు. ఓటర్ల సమస్యలు, పేర్ల మార్పులు, చేర్పులు, అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో లోటుపాట్లను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, బీఎల్ఓలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో సంక్షేమ పథకాలు సులభతరం



అచ్చంపేట, ఆగస్టు 22 (తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి):
అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం అమ్రాబాద్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్యూఆర్ కోడ్, వాటర్‌ప్రూఫ్‌తో కూడిన స్మార్ట్ కార్డుల ద్వారా సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలకు కూడా కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కులవృత్తుల పై అవగాహన

: నో బ్యాగ్ డే సందర్భంగా పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు స్థానికంగా వివిధ వృత్తులు నిర్వహిస్తున్న వారి వద్దకు వెళ్లి ఆయా వృత్తుల పై అవగాహన పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు మేదరి, వడ్రంగి, కమ్మరి వృత్తుల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. మేదరి వృత్తిలో చాపలు, గంపలు, బుట్టలు అల్లే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వడ్రంగి వద్ద వివిధ పనిముట్ల తయారీ, వాటి వినియోగం గురించి అవగాహన పొందారు. కమ్మరి వృత్తి దారుల వద్ద కొడవలి, గొడ్డలి తదితర పనిముట్ల తయారీ విధానం, వాటి వినియోగం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులను వివిధ వృత్తుల వద్దకు తీసుకెళ్లి, ఆయా వృత్తుల ప్రాధాన్యతను వివరిస్తూ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సమాజంలోని సంప్రదాయ వృత్తుల పై ప్రత్యక్ష అవగాహన పొందడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.



పిల్లాయిపల్లి పిల్ల కాలువ సర్వే పూర్తి

చౌటుప్పల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):
పెద్దకొండూరు చెరువుకు పిల్లాయిపల్లి పిల్ల కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు చేపట్టిన సర్వే పనులు రెండో రోజు పూర్తయ్యాయి. శనివారం మసీదుగూడెం నుంచి జిబ్లక్‌పల్లి వరకు కాలువ మార్గాన్ని సర్వే చేసి రైతుల భూముల్లో కాలువకు సంబంధించిన ప్రాంతాలను మార్కింగ్ చేశారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, రైతులు సర్వేలో పాల్గొన్నారు. కాలువ నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తున్న రైతులకు పెద్దకొండూరు మాజీ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సహకారంతో పనులు త్వరగా పూర్తయితే పెద్దకొండూరు చెరువుకు సాగునీరు అందించి రైతులకు ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

వెంకయ్య మృతికి దైద రవీందర్ నివాళి



నకిరేకల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
నకిరేకల్ పరిధిలోని కొర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రావుల వెంకయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమానికి కొర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, బీరోలు ఉపేందర్, అంజయ్య , సైదులు , మహేష్ , శ్రీను , సుదర్శన్ తదితరులు నివాళులర్పించడం జరిగింది.

పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు సాగునీరు విడుదల



పాలకుర్తి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న రైతులకు ఊరట కలిగేలా పాలకుర్తి, దేవరుప్పుల మండలాల పరిధిలో సాగునీటిని విడుదల చేశారు. రైతుల సమస్యపై పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వెంటనే స్పందించి నీటి విడుదలకు కృషి చేశారు. సాగునీరు అందడంతో పంటలకు ప్రయోజనం కలుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో, రవాణా కార్మికుల బంద్‌ను జయప్రదం చేయాలి : మద్దాల ప్రభాకరరావు



ఖమ్మం/ఎర్రుపాలెం, ఆగస్టు 22 (తెలంగాణ వాణి)
ఆటో, రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. శనివారం ఎర్రుపాలెం, మీనవోలు, బనిగండ్లపాడు, జమలాపురం ఆటో స్టాండ్ల వద్ద ఈ నెల 24న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం, ప్రమాద బీమా కల్పించాలని కోరారు. ఓలా, ఉబర్, రాపిడోకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేయాలని, ఈ-ఆటోల ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుల్ మీరా, నక్కా పుల్లారావు, జాన్ పీరా, నాగేశ్వరావు, రామకృష్ణ, రమేష్ ముతాయ్య, అజనేయులు, బాలరాజు అనిల్, మోహన్ రావు నారాయణరెడ్డి, బాలకృష్ణ, లిశీగా, నరసింహారావు, గాంధీ,తదితరులు, పాల్గొన్నారు.

బ్రహ్మన్‌పల్లిలో జూదం ఆడుతున్న ఐదుగురి అరెస్ట్



ఎల్లారెడ్డి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)
ఎల్లారెడ్డి మండలం బ్రహ్మన్‌పల్లి గ్రామంలోని ప్రకృతి వనంలో జూదం ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.2,640 నగదు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ తెలిపారు.

ఆధిపత్య పోరాటాలు వీడి అభివృద్ధిపై దృష్టి పెట్టాలి



వనపర్తి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
వనపర్తి నియోజకవర్గంలో నాయకులు ఆధిపత్య పోరాటాలు, విమర్శలు పక్కనపెట్టి ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి సారించాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయో నాయకులు ఆలోచించుకోవాలన్నారు. ప్రశ్నించే గొంతులపై కొందరు షాడో నాయకులు దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటి చర్యలను నాయకులు కట్టడి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి బలప్రదర్శనలు, ఆధిపత్య పోరాటాలకు దిగితే ప్రజలే ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ఎన్నుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, మహేందర్, భీమన్న, తిరుపతి నాయక్, బాలస్వామి, రమేష్, స్వామి, ఎల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల కులవృత్తి రక్షణకు జీవో ఇవ్వాలి

జయశంకర్ భూపాలపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి):



నాయి బ్రాహ్మణుల కులవృత్తిని ఇతరులు చేపట్టకుండా నిరోధిస్తూ, వారి హక్కులను పరిరక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. మల్హర్‌రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నాయి బ్రాహ్మణులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న పేద కుటుంబాల జీవనోపాధికి భంగం కలిగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సేవా సంఘం నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న తాటిపాముల ఉద్యోగులు



వనపర్తి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
తాటిపాముల గ్రామానికి చెందిన బొయ్య చిన్న అబ్దుల్లా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, పేదరికంలో ఉన్న ఆయన కుటుంబానికి దశదిన కర్మ నిర్వహణ కోసం తాటిపాముల ఉద్యోగులు ఆర్థిక సాయం అందించారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న బొయ్య అంకె ఆంజనేయులు, బొయ్య అంకె రాజు, బొయ్య అంకె వీరాస్వామి, బొయ్య అంకె కురుమూర్తి కలిసి రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. వారి సేవా గుణాన్ని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అభినందించారు. అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

కొత్తగట్టులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీలు



కేశవపట్నం, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శంకరపట్నం మండల ఇన్‌చార్జి దేవునూరి రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో కొత్తగట్టు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి సీనియర్ నాయకులు ఆడెపు నర్సయ్య మాదిగ, గ్రామ మాజీ సర్పంచ్ రామగిరి రాములు మాదిగ తదితరులు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామగిరి మురళి, అధికార ప్రతినిధిగా అంబాల రమేష్, ప్రధాన కార్యదర్శిగా వాసాల సంపత్, కోశాధికారిగా కొయ్యడ శ్రీధర్‌బాబును ఎన్నుకున్నారు. ఎంఎస్పీ అధ్యక్షుడిగా రామగిరి భూమయ్య, అధికార ప్రతినిధిగా రామగిరి సుధాకర్, ప్రధాన కార్యదర్శులుగా అంబాల అశోక్, కొయ్యడ అశోక్, కోశాధికారిగా కోడూరి నరేష్‌ను ఎన్నుకున్నారు
ఈ సందర్భంగా దేవునూరి రవీందర్ మాదిగ మాట్లాడుతూ నూతన కమిటీలు సామాజిక ఉద్యమాన్ని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం



నర్సాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం. హేమలత కోరారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు పోలీస్ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం. హేమలత మాట్లాడుతూ రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేసులను సత్వర పరిష్కరించుకునేందుకు పోలీస్ అధికారులు కక్షిదారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో నర్సాపూర్ సీఐ రంగకృష్ణ, ఎస్ఐ రంజిత్ రెడ్డి, చిలప్‌చెడ్ ఎస్ఐ నర్సింలు, ఎక్సైజ్ ఎస్ఐ రాఘవేందర్ రావు, కౌడిపల్లి డబ్ల్యూఏఎస్ఐ అండాలు, కోర్టు కానిస్టేబుళ్లు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల కలం కదిలినా.. గళం గర్జించినా తట్టుకోలేరు

- ఏడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు
- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి: బీసీ జేఏసీ

హుజూరాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, కోర్టులో దాఖలైన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జర్నలిస్టులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. దీక్షా శిబిరాన్ని బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ సందర్శించి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తే జర్నలిస్టులు తమ హక్కుల కోసం రోడ్డెక్కడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు చొరవ తీసుకుని వెంటనే పరిష్కరించాలని కోరారు. స్థలాల కేటాయింపులో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. జర్నలిస్టుల సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బీసీ జేఏసీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వీరస్వామి, కోయల్కర్ దుర్గాజి, ప్రొఫెసర్ తడకమళ్ల శేఖర్, బీసీ జేఏసీ అధ్యక్షుడు సందెల వెంకన్న, ఇప్పకాయల సాగర్, మామునూరి ప్రవీణ్, దేవస్థానం ప్రియదర్శిని, సంఘం సత్యనారాయణ, పంజాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని జర్నలిస్టుల దీక్షకు మద్దతు తెలిపారు.

అబద్ధపు కేసుల తీరుతెన్నులపై సదస్సు

రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించిన గీతం

కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ

పటాన్ చెరు, ఆగస్టు 22, (తెలంగాణ వాణి)
అబద్ధపు కేసుల తీరు తెన్నులను పరిశీలించి, తగిన మార్గదర్శనం చేసేందుకు గాను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.) ఆగస్టు 21-22 తేదీలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించింది. యుగాంతర్, ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐ ఐటీ) హైదరాబాద్, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో భారతీయ మహిళా హక్కుల న్యాయవాది, కార్యకర్త, రచయిత్రి, మజ్లిస్ (ఫౌజ్‌ూ×ూ) సహ వ్యవస్థాపకురాలు ఫ్లావియా ఆగ్నెస్ కీలకోపన్యాసం చేశారు. న్యాయ, న్యాయవాద రంగాలలో తనకున్న విస్తృత అనుభవాన్ని ఉపయోగించి, ఆమె ముఖ్యంగా గృహ హింస, లింగ సమానత్వం వంటి రంగాలలో తప్పుడు కేసుల భావన చుట్టూ ఉన్న ఆందోళనలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సదస్సులో తప్పుడు కేసుల ఆరోపణల చుట్టూ ఉన్న సంక్లిష్టతలను, న్యాయ, దర్యాప్తు ప్రక్రియలపై వాటి ప్రభావాన్ని పరిశీలించే పరిశోధన పత్రాలను సమర్పించారు. ఇందులో భాగంగా, 'చట్టపరమైన కేసులు, న్యాయ ప్రక్రియలు', 'మహిళల ఫిర్యాదులు, దర్యాప్తు ప్రక్రియలు', 'ప్రజా చర్చలో తప్పుడు కేసులు' వంటి అంశాలను చర్చించారు. వివాహ చట్టం, పోక్సో (ౖూజూూ) కేసులు, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, అత్యాచార



కేసులు, అఘాయిత్యాల నివారణ చట్టం, గృహ హింస చట్టాలలో తప్పుడు కేసుల సమాచారం, కథనాలను పరిశీలిస్తూ పరిశోధకులు పత్రాలను విశదీకరించారు. ఈ సదస్సులో 'అన్నింటినీ అనుసంధానించడం: పోలీసు ఫిర్యాదుల అనుభావికత', 'తప్పుడు కేసుల చర్చ' అనే అంశాలపై ప్యానెల్ చర్చలు కూడా జరిగాయి. ఈ సమస్య చట్టపరమైన, సామాజిక కోణాలను చర్చించడానికి న్యాయవాదులు, పరిశోధకులు, పాత్రికేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ ముక్తా గుప్తా, వసుధా నాగరాజ్ తో జరిపిన సంభాషణతో కూడిన ఒక ప్రత్యేక సమావేశం ఈ చర్చలను మరింత సుసంపన్నం చేసింది. జస్టిస్ గుప్తా తన అనుభవం, నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ సమస్యలపై న్యాయపరమైన దృక్పథాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో 'ఎ నైట్ ఆఫ్ ఫెమినిస్ట్ షార్ట్ ప్లేస్'తో పాటు 'విక్రమ్-బేతాల్' అనే సాంస్కృతిక ప్రదర్శ నలు కూడా ఉన్నాయి. ఇవి లింగం, చట్టం, సమాజంపై



ఒక సృజనాత్మక దృక్పథాన్ని అందించి, ఆలోచింపజేశాయి.
తొలుత, కె.ఎస్.పి.పి.కి చెందిన డాక్టర్ వసుధా కట్టు స్వాగతోపన్యాసం చేయగా, భారత పూర్వ రాయబారి, కె.ఎస్.పి.పి. డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ ప్రారంభోపన్యాసం చేశారు. కె.ఎస్.పి.పి.కి చెందిన గాయత్రి కెర్ఖెవత్ వందన సమర్పణ చేశారు. ఈ సదస్సు విద్యావేత్తలు, న్యాయవాదులు, పరిశోధకులు, కార్యకర్తలు, విద్యార్థులను ఒకచోట చేర్చి, తప్పుడు కేసులు అనే భావనను, చట్టంలోనూ, ప్రజా చర్చలలోనూ అటువంటి కథనాలు ఏవిధంగా ప్రచారంలో ఉన్నాయి, వాటిని ఎలా అర్థం చేసుకుంటున్నారు అనే అంశాలను విమర్శనాత్మకంగా పరిశీలించడానికి ఒక అంతర్-విభాగ వేదికను అందించింది. ఈ సమావేశం విలువైన అంతర్దృష్టులను అందించినందుకు, అలాగే సంభాషణ, అధ్యసనానికి అవకాశాన్ని కల్పించినందుకు ఇందులో పాల్గొన్నవారు ప్రశంసించారు.

సురవరం సుధాకర్ రెడ్డి స్మృతి గీతం ఆవిష్కరణ



కరీంనగర్, ఆగస్టు 22(తెలంగాణవాణి)
సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ ఎంపీ అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతి గీతాన్ని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శనివారం కరీంనగర్‌లో ఆవిష్కరించారు. ఎస్.కె. మీరా రచించిన ఈ గీతానికి గడిపె మల్లేష్ సంగీతం సమకూర్చి ఆలపించారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలతో ప్రజా సమస్యలపై పోరాడారని, ప్రపంచ పరిణామాలను అధ్యయనం చేసి ప్రజలకు వివరించిన అపర మేధావి, సౌమ్య నాయకుడని చాడ వెంకటరెడ్డి కొనియాడారు. ప్రజల కోసం జీవించిన నాయకుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సుధాకర్ రెడ్డి స్మృతి గీతాన్ని రచించిన ఎస్.కె. మీరా, సంగీతం అందించి ఆలపించిన గడిపె మల్లేష్‌ను చాడ వెంకటరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య, సీపీఐ నాయకులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్‌కుమార్, బోయిని అశోక్, బేకు మల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడికల్‌లో రైతులకు రెండో రోజు ఏటీఎంఏ--ఆర్‌పీఎల్ శిక్షణ

శంకరపట్నం, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
తాడికల్ రైతువేదికలో ఏటీఎంఏ ఆధ్వర్యంలో రైతులకు ఆర్‌పీఎల్ శిక్షణను రెండో రోజు శనివారం నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్త డి. శ్రీనివాసరెడ్డి, ఏడీఏ శ్రీధర్, ఏఓ జి. వెంకటేష్, ఏటీఎం అర్చన రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులు, పురుగు--తెగుళ్ల నివారణ, సమగ్ర సస్యరక్షణపై అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్‌పామ్ సాగు విధానాలు, సాంకేతిక అంశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అధికారులు వివరించారు. శాస్త్రీయ పద్ధతులు పాటించి దిగుబడి, ఆదాయం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.



ఎస్.ఎల్. గౌడ్ ఇకలేరు

తిమ్మాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
తిమ్మాపూర్ మండలం మన్నెంపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్ (ఎస్.ఎల్. గౌడ్) అంత్యక్రియలు శనివారం అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఆయన అంతిమయాత్రకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, రసమయి బాలకిషన్ తదితరులు పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ



పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కడపటి వీడ్కోలు పలికారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

మెదక్/నర్సాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలోని రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పుష్పగిరి రెటినా ఇన్‌స్టిట్యూట్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి సుమారు 600 మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల్లో శస్త్రచికిత్స అవసరమైన వారికి 4--5 రోజుల్లో ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తామని ఆవుల రాజిరెడ్డి తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాజన్న



ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రాజన్న ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

నర్సాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం. హేమలత కోరారు. ఈ మేరకు పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా సత్వరమే పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో సీఐ రంగకృష్ణ, ఎస్ఐలు, పోలీస్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యులకు నివాళులు



జమ్మికుంట, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
విలాసాగర్ గ్రామానికి చెందిన ప్రముఖ వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, స్థానిక నాయకులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని తుది నివాళులు అర్పించారు.

తిరుమలనాథస్వామిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



వనపర్తి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
వనపర్తి జిల్లాలోని ప్రసిద్ధ తిరుమలయ్య గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి (తిరుమలనాథస్వామి) వారిని బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్, గౌనికాడి యాదయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం గుట్టపై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలయ్య గుట్ట అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి



చౌటుప్పల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):
యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్‌లో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బస్వాపురం, గంధమల్ల, శివన్నగూడెం ప్రాజెక్టులను పూర్తి చేస్తే జిల్లా సస్యశ్యామలంగా మారుతుందన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాలువలను విస్తరించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. ప్రాజెక్టుల పూర్తికి చేపట్టే చలో హైదరాబాద్ పాదయాత్రకు జిల్లా ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని జహంగీర్ కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండమడుగు నరసింహ, బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



తిమ్మాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ఎల్ఎండీ కాలనీలోని మానసిక వికలాంగుల పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ఆర్డీఓ షర్మిల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. తిమ్మాపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బీపీ, షుగర్ తదితర పరీక్షలు కూడా నిర్వహించారు. పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ సరస్వతి, వైద్యులు, ట్రస్ట్ సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి



నాగిరెడ్డిపేట, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ధర్మారెడ్డి గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా శనివారం నీటి సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, మ్యాజిక్ సోకేపిట్‌లు, బోర్‌వెల్ రీఛార్జ్ గుంతలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టును సంరక్షించి భూగర్భ జలాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టడం, నీటి వృథాను అరికట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చేయవచ్చన్నారు. ధర్మారెడ్డిని నీటి కొరత లేని గ్రామంగా తీర్చిదిద్దడమే జలసిరి కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఏపీవో సక్కుబాయి, టీఏలు సత్య ప్రసాద్, సంగీత, జయశ్రీ ,గ్రామ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు .

విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడిగా వరయోగుల మురళీధర్ స్వామి.

హుస్నాబాద్ ఆగష్టు 22 (తెలంగాణ వాణి ఆర్. సి)



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ భార్గవపురం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షునిగా వరయోగుల మురళీధర్ స్వామిని ఎన్నుకున్నట్లు విహెచ్పి జిల్లా సహకార్యదర్శి ఒగ్గోజు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మురళీధర్ స్వామి హుస్నాబాద్ భార్గవపురం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో వీహెచ్పీ అధ్యక్షులు ఎన్నుకున్న పదవి న్యాయం చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షులుగా గందె చంద్రమౌళి, కొండ్ర రమాదేవి కార్యదర్శిగా రాధారపు మహేందరు సహకార్యదర్శిగా కిషన్ చారి వంశీకృష్ణ, కోశాధికారిగా పరమేశ్వర్ సంఘటన కార్యదర్శిగా అభిలాష్ ఎన్నుకున్నారు.

చెంజర్లలో భారీగా పేలుడు పదార్థాలు పట్టివేత



మానకొండూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చెంజర్ల గ్రామంలో శనివారం నిర్వహించిన తనిఖీల్లో భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. సీపీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ సతీష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. గ్రామానికి చెందిన గొల్లెన అనిల్ ఇంట్లో 169 జిలెటెన్ స్టిక్స్, 15 డిటోనేటర్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనిల్‌ను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం పేలుడు పదార్థాలతో సహా మానకొండూర్ పోలీసులకు అప్పగించారు. పేలుడు పదార్థాలను సంపంగి శ్రీనివాస్ సరఫరా చేసినట్లు అనిల్ తెలిపినట్టు పోలీసులు పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏసీపీ సతీష్ హెచ్చరించారు. టాస్క్‌ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మామిడిలా సురేందర్, సిబ్బంది, మానకొండూరు హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ మనితేజ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు

వనపర్తి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట వేసి డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్పీ డి. సునీతారెడ్డితో కలిసి ఎన్‌కార్డ్, రోడ్డు భద్రత టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించి చర్యలను సమీక్షించారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను క్రియాశీలం చేసి ప్రతి నెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆర్ఎంపీలం, ట్రామడాల్ వంటి మందులు విక్రయించే మెడికల్ షాపులపై తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 52 మెడికల్ షాపులపై దాడులు నిర్వహించగా, 12



చోట్ల నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి 10 షాపుల లైసెన్సులు రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై నిరంతరం నిఘా కొనసాగుతోందన్నారు. కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా సీసీటీవీ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులపై ఆక్రమణలు, అనధికార పార్కింగ్‌ను తొలగించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చలాన్లు, అవసరమైతే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ బాలాజీ నాయక్, డీటీఓ సురేష్, డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

ప్రగతి ఫలాలు ప్రతి గడపకు అందిస్తాం: వొడితల ప్రణవ్



వీణవంక, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను ప్రతి ఇంటికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రూ.19 లక్షల విలువైన 49 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. లస్మక్కపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఇళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించడంతో పాటు లబ్ధిదారులకు పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. కౌశిక్‌రెడ్డి అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి నిరాకరించడం రాజకీయ కుట్రేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, మండల ఘోరం అధ్యక్షుడు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ దేవేందర్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి అండగా రైతు బీమా

కోరుట్ల రూరల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి)
: ఆపదలో రైతు కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన వెల్మల గంగాధర్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో, రైతు బీమా పథకం కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును శనివారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రైతు బీమా పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచే ఈ పథకం దేశంలోనే ఆదర్శప్రాయమైన సంక్షేమ కార్యక్రమంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్



రెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొంతం రాజం, మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, బావురెడ్డి, సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



చౌటుప్పల్, ఆగస్టు 22(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)
ఎల్ఐసీ చౌటుప్పల్ శాఖ ఏజెంట్స్ అసోసియేషన్ యూనియన్ బిఎంఎస్ అనుబంధం సంఘమైన బిఎల్ఐఏఎస్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లింగోజిగూడెం ఎన్‌హెచ్-9 సమావేశ మందిరంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల విజయ్‌కుమార్, అధ్యక్షుడు ఏ.బుచ్చిరెడ్డి సమక్షంలో ఎన్నికను నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా గంజి నరహరి, ప్రధాన కార్యదర్శిగా పర్నె శ్రీనురెడ్డి, కోశాధికారిగా చీకూరి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా బొంగు రమేష్‌గౌడ్, గుర్రం శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పద్సగోని శ్రీశైలం, డివిజన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చినుకని మల్లేశం యాదవ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పర్నె రాజిరెడ్డి, పి.భాస్కర్‌రెడ్డి, బి.అంజయ్య, సీహెచ్.సైదులు, షణ్ముఖచారి, బత్తుల ప్రభాకర్, అంజయ్య, వి విజయ్ కుమార్, జనార్దన్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీబీ పేషెంట్లకు పౌష్టికాహార కిట్ల పంపిణీ



చౌటుప్పల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):
చౌటుప్పల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి శనివారం పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్‌గుప్తా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మనోహర్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ రోగులు వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా వాడటంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రోగులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దాతలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేసి టీబీ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ వంశీ, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, ట్రస్టు కార్యదర్శి మొగుదాల రమేష్ గౌడ్, కోశాధికారి గోశిక కరుణాకర్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎండి అతఃపాషా, చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరావు, డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ కాటంరాజు, దాచేపల్లి రాజు గుప్తా, బత్తిని రఘు గౌడ్, బద్దం లింగారెడ్డి, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, కొసనం రాంరెడ్డి, కటకం ప్రశాంత్, నాంపల్లి రమేష్, లక్ష్మణ్ గౌడ్,సిలివేరు మంగయ్య, పాల్గొనడం జరిగింది.

ఎస్ఐఆర్ రెండో దశపై బీజేపీ కార్యశాల

నర్సాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):



బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ అసెంబ్లీ కార్యాలయంలో శనివారం ఎస్ఐఆర్ రెండో దశ ఓటర్ల జాబితా సవరణపై కార్యశాల నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత, జిల్లా ఓటర్ల సవరణ ప్రక్రియ ఇన్‌చార్జి సతీష్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు బూత్ స్థాయి ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో వివరాలను పరిశీలించాలని సూచించారు. పేర్లలో తప్పులు, చేర్పులు, మార్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. మొదటి దశలో బూత్ స్థాయి ప్రతినిధుల కృషితో మెదక్ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని, అదే స్ఫూర్తితో రెండో దశలోనూ సమష్టిగా పనిచేసి జిల్లాను ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆకలి తీర్చేవాడే నిజమైన దైవస్వరూపం

హుజూర్‌నగర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పడగరాయిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దాతల సహకారంతో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన దాతలు పల్ల వెంకటరెడ్డి (తమ్మరం), నరజాల కనకారావు (ఎర్రవరం) మాట్లాడుతూ స్వామివారి సన్నిధికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందించడం తమకు ఎంతో పుణ్యంగా, అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కమిటీ కోరింది.
కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శాగం రెడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు, కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య, వీరవల్లి గురునాథం, శంకరమ్మ, కోటేశ్వరరావు, అమరోజ్ నాగరాజ్, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను వీక్షించిన డిపిఓ మురళి



నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 22:(తెలంగాణ వాణి ప్రతినిధి)
నాగిరెడ్డిపేట మండలంలోని అక్కంపల్లి గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను శనివారం రోజున డిపిఓ మురళి వీక్షించారు . ఈ సందర్భంగా డిపిఓ మురళి మాట్లాడుతూ.... గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులను చేయించాలని ఎంపీడీవో గంగాధర్ కు సూచించారు. ప్రతి వర్షపు చుక్కను దాచిపెట్టేలా బోరు బావుల వద్ద రీఛార్జ్ బిట్ ఫారం ఫండ్స్ వంటి రైతుకు మేలు జరిగే విధంగా కృషిచేసి విధానాలను అమలు చేయాలని సూచించారు . అలాగే అక్కంపల్లి గ్రామ పరిధిలో హార్వెస్టింగ్ పాండును సందర్శించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో గంగాధర్, ఏపీవో,టిఏ, ఎంపీ ఓ , గ్రామ సర్పంచ్ , గ్రామ కార్యదర్శి , స్కూల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

యాప్ ద్వారా అవసరమైన మేరకు ఎరువులు బుక్ చేసుకోవాలి



మెదక్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)
: జిల్లాలో రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను యాప్ ద్వారా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని శనివారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 3,340 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు 2026 వరకు 19,045 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ మండలాల్లో 1,000 నుంచి 1,500 బ్యాగుల వరకు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ నెల 7న ప్రారంభించిన ఎఫ్ఎస్ఎస్ (ఖీూూ) యాప్‌లో తొలుత ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రైతులు అందుబాటులో ఉన్న పరిమాణం కంటే ఎక్కువగా బుకింగ్ చేయడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని, అవసరానికి మించి ఎరువులు బుక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ రైతులందరూ సమన్వయంతో ఎరువులు పొందాలని కోరారు.

పీహెచ్‌డీ సాధించిన ఈసీఈ అధ్యాపకురాలు



తిమ్మాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ ఎస్. సుగప్రియ చెన్నై అన్నా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించారు. డాక్టర్ ఆర్. విజయ భాస్కర్ పర్యవేక్షణలో ఆధునిక వైర్‌లెస్ నెట్‌వర్క్‌లలో డీఆర్ఎల్ ఆధారిత నెట్‌వర్క్ స్లైసింగ్‌తో అనుకూల భద్రత ఆప్టిమైజేషన్ అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి ఆమెను అభినందిస్తూ, నూతన సాంకేతికతలపై పరిశోధనలు చేసి విద్యార్థులు, సమాజానికి ఉపయోగపడేలా అధ్యాపకులు కృషి చేయాలని ఆకాంక్షించారు. డాక్టరేట్ సాధించిన డాక్టర్ సుగ ప్రియను కళాశాల చైర్మన్‌తో పాటు తోటి అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు

విజ్ఞాన జ్యోతి సంస్థను సందర్శించిన విద్యార్థులు



కొడిపల్లి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
కొడిపల్లి మండలం తునికిలోని డాక్టర్ డి. రామానాయుడు విజ్ఞాన జ్యోతి గ్రామాభివృద్ధి సంస్థను రాజధాని పాఠశాల, నిజాంపేట హైస్కూల్‌కు చెందిన సుమారు 160 మంది విద్యార్థులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యవసాయ ప్రయోగశాలలు, మేడపై కూరగాయల తోట, సేంద్రియ సాగు కేంద్రం, పాడి పరిశ్రమ, వర్షపునీటి సంరక్షణ యూనిట్ తదితర విభాగాలను పరిశీలించి వాటి నిర్వహణ, ప్రయోజనాలను తెలుసుకున్నారు. విద్యార్థులు స్వయంగా కూరగాయల విత్తనాలు విత్తి వ్యవసాయంపై ఆచరణాత్మక అవగాహన పొందారు. అనంతరం వక్తృత్వం, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వాగేశ్వరి అధ్యాపకునికి యోగా గోల్డ్ మెడల్

తిమ్మాపూర్ ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)



కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్--2026లో వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఈఈఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ జె. రాజు గోల్డ్ మెడల్ సాధించారు.పురుషుల 35--45 సంవత్సరాల విభాగంలో పాల్గొన్న ఆయన, తన అద్భుతమైన ఆసనాలతో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుని ప్రథమ స్థానంలో నిలిచారు. వృత్తిరీత్యా అధ్యాపకుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, యోగాలోనూ రాణించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ కె. చంద్రమౌళి, సొసైటీ సభ్యులు, అధ్యాపకులు జె. రాజును అభినందించారు.

పేదల పెన్నిధి సురవరం



చౌటుప్పల్ ఆగస్టు 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)
రాజకీయాల్లోకి వచ్చిన సురవరం, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశవ్యాప్తంగా పోరాటాలను విస్తరించారని కొనియాడారు. 1998, 2004లలో ఎంపీగా గెలిచి ఉపాధి హామీ, సమాచార హక్కు చట్టాల సాధనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఫ్లోరైడ్ సమస్య, రాచకొండ ఫైరింగ్ రేంజ్ రద్దు, డిండి, నక్కలగండి ప్రాజెక్టుల కోసం ఆయన చేసిన పోరాటాలు అమోఘమని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పగిల్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, వెంకటేష్, రాములు, నర్సింహా, సుధాకర్, బిక్షపతి, రహమాన్, కృష్ణ, దర్శన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

'నీలాల నింగిలో' పాటను ఆదరించండి: సర్పంచ్ పబ్బు సతీష్



కమలాపూర్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)
కమలాపూర్ మండలం పంగిడిపల్లి ధర్మనగర్‌కు చెందిన యువ కళాకారుడు అఖిల్ సర్దన రచించి, పాడిన 'నీలాల నింగిలో' పాటను గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అఖిల్ గతంలో 'చిత్రాంగివే' పాటతో అభిమానులను సంపాదించుకున్నారని తెలిపారు. 'నీలాల నింగిలో' పాటలో అమ్మ గొప్పతనం, పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు తల్లి పడే కష్టం, తపనను చక్కగా ఆవిష్కరించారని కొనియాడారు. అఖిల్ పాటను యూట్యూబ్‌లో వీక్షించి, ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసి యువ కళాకారుడిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలాల నింగిలో పాట రచయిత గాయకుడు అఖిల్ సర్దన, లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కొడగాని రాజేష్ ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పబ్బు అశోక్, ఆ పాట డైరెక్టర్ వంశీ, నటీనటులు సర్దన రవి,సర్జన స్వామి, రాహుల్ సోనాల్ , భామండ్లపల్లి నిఖిల్, సునీత, బైరి రాజేష్, మౌటం సంపత్ తదితరులు పాల్గొన్నారు

వెంకటేశ్వర స్వామి గుట్టపై భక్తుల పూజలు

ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి

ధర్మారం, ఆగస్టు 22 (తెలంగాణ వాణి)
ధర్మారం మండల కేంద్రంలో గుట్టపై వెలిసిన పురాతన స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి కి శ్రావణ మాసం సందర్భంగా భక్తులు శనివారం ఉదయం గుట్టపైకి అధిక సంఖ్యలో భక్తులు చేరుకుని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు గోవింద నామస్మరణ తో ఆ ఆ ప్రాంతమంతా మారు మోగింది. అనంతరం అనంతరం పూజారులు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల క్రితం ధర్మారం గుట్టపై తూర్పు భాగంలో గుట్టపైన వెలిసిన శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి గతంలో అనేక పూజలందుకోవడం జరిగిందని తెలిపారు. భక్తులు గుట్ట పైకి రావడానికి మెట్లు లేక పోవడంతో ఇక్కడ స్వామి వారికి నిత్యం పూజలు చేయలేకపోతున్నామని. గ్రామంలో ఉన్న పెద్దలు వివిధ కుల



సంఘాల నాయకులు భక్తులు ముందుకు వచ్చి వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ నెల 29న వెంకటేశ్వర స్వామి శోభాయాత్ర ఉన్నందున ధర్మారం తో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై శోభయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల. అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

పోలీసులపై ఆరోపణలు.. వెంకటేశ్వర్లు ఆత్మహత్యాయత్నం

జమ్మికుంట, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన గాజుల వెంకటేశ్వర్లు (46) విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రస్తుతం జమ్మికుంటలోని విజయసాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సురేష్ తనపై బెల్టుతో దాడి చేశారని, దీంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని వెంకటేశ్వర్లు ఆరోపించారు. డబ్బుల లావాదేవీలకు సంబంధించిన





వివాదంపై పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, ఇరువర్గాలు రాజీకి అంగీకరించిన సమయంలో తనపై దాడి చేశారని తెలిపారు. ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి: ఓబీసీ మోర్చా
వెంకటేశ్వర్లుపై దాడి జరిగిందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం చేయకపోతే ఆందోళన చేపడతామని తెలిపారు.

వంగూరు లక్ష్మయ్య గురుస్వామికి 'గురు పురస్కారం--2026'

నకిరేకల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
అయ్యప్ప భక్తి ప్రచారం, ధార్మిక సేవలకు విశేష కృషి చేస్తున్న కట్టంగూర్ మండలానికి చెందిన సాయి మణికంఠ ఆలయ గురుస్వామి వంగూరు లక్ష్మయ్య (పూల గురుస్వామి)కు 'గురు పురస్కారం--2026' లభించింది. హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో మహాశాస్త్ర సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. శబరిమలై అయ్యప్ప స్వామి వంశస్తుడు సురేష్‌శర్మ ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మయ్య గురుస్వామి, ఆయన సతీమణి లక్ష్మిని శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అయ్యప్ప భక్తులను తీర్చిదిద్దడంతో పాటు కట్టంగూర్‌లో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కృషి చేసినందుకు ఆయన సేవలను గుర్తించి పురస్కారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర సేవా సమితి ప్రధాన కార్యదర్శి పెందోట సోము, కోశాధికారి పొట్టబత్తుల కృష్ణమూర్తి, ఆర్యన్



భజన్స్ పిల్లలమర్రి ఉపేందర్, వంగూరి మణికంఠ మిత్రులు పాల్గొన్నారు. పూల స్వామి గురు పురస్కారం అందుకోవడం పట్ల కట్టంగూరు సాయి మణికంఠ దేవాలయం చైర్మన్, మాజీ ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, హరిహర పుత్ర సేవాసమితి అధ్యక్షుడు బజ్జూరి యాదయ్య తదితరులు శుభాభినందనలు తెలిపారు

మందమర్రిలో నూతన కోర్టు ప్రారంభం



మంచిర్యాల, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
మందమర్రి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి--కమ్--జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవనాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ సోదరభావంతో జీవించాలని సూచించారు. చిన్నచిన్న విషయాలకు గొడవలు, కేసుల వరకు వెళ్లకుండా ప్రశాంతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కేసుల వాయిదాలను తగ్గించి త్వరితగతిన న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మందమర్రిలో కోర్టు ఏర్పాటుతో ప్రజలకు న్యాయం మరింత చేరువై, కేసుల పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, సింగరేణి అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఘన స్వాగతం

ఆదిలాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ఉట్నూర్‌లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహించిన ఏకరూప దుస్తులు, స్టూడెంట్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి ఆయన మంత్రిని స్వాగతించారు.
అనంతరం మంత్రి లక్ష్మణ్‌కుమార్ విద్యార్థినులకు యూనిఫామ్స్, స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీలు ధర్మపురి చంద్రశేఖర్, మాల్యాల



కరుణాకర్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

27న ఉద్యోగుల మహా ధర్నా

మంచిర్యాల, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద నిర్వహించనున్న మహా ధర్నాకు అనుమతి కోరుతూ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కే. వనజరెడ్డి జిల్లా కలెక్టర్, సహాయ పోలీసు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి ఉద్యోగుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర నాయకత్వం, జిల్లా ఉద్యోగుల అభీష్టం మేరకు అన్ని భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నాను శాంతియుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్



'ఉద్యోగుల గొంతుక' పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాక్స్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రుణాలు మంజూరు

చౌటుప్పల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)
పిఎఎస్ చౌటుప్పల్ దీర్ఘ కాలిక రుణాలు రూ 1.50 లక్షలు ఇవ్వ వున్నట్లు సంఘ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి శనివారం తెలిపారు. దీర్ఘకాలిక రుణాల కింద ట్రాక్టర్లు, వారి కోత మిషిన్లు, కోళ్ల ఫాం , డైరీ ఫామ్ , గొర్రెలు ఇవనైనది. కావలసిన రైతులు సంఘం కార్యాలయంలో సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తవ్వకం - జేసీబీ సీజ్



ధర్మారం, ఆగస్టు 22 (తెలంగాణ వాణి)
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి గ్రామ శివారులో శనివారం ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న జేసీబీని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్ రావ్ సీజ్ చేశారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 338 లో గల ప్రభుత్వ భూమిలో కొంతమంది అనుమతి లేకుండా జేసీబీతో అక్రమంగా మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు స్థానికుల నుండి ఫిర్యాదు అందడంతో జేసీబీ యంత్రంతో మట్టిని తవ్వుతూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో మట్టిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే జేసీబీని సీజ్ చేసి ధర్మారం తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నట్లు ఆర్.ఐ తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడం, అక్రమంగా మట్టి, ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ



బుగ్గారం, ఆగస్టు 22 (తెలంగాణ వాణి విలేకరి):
బుగ్గారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ నక్క రాజవ్వ-రాజన్న, ఉపసర్పంచ్ జంగ లావణ్య-శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి అక్బర్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రజా ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జక్కుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి అండగా రైతు బీమా



కోరుట్ల రూరల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
ఆపదలో రైతు కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన వెల్మల గంగాధర్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో, రైతు బీమా పథకం కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రైతు బీమా పథకం ఎంతో అభినందనీయమన్నారు. ఆపద సమయంలో కుటుంబాలకు అండగా నిలిచే ఈ పథకం దేశంలోనే ఆదర్శప్రాయమైన సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొంతం రాజం, మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, బాపురెడ్డి, సాగర్, నాయకులు పాల్గొన్నారు.

కోలుగూరి నరేష్‌కు దళితబంధు సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి

జమ్మికుంట, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):



దళితబంధు సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జమ్మికుంటకు చెందిన కోలుగూరి నరేష్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు కొగిలా మహేష్ శనివారం నరేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమితి కమిటీలను ఏర్పాటు చేసి దళితుల సమస్యలపై ఉద్యమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. నరేష్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు రెండో విడత నిధుల కోసం గత రెండేళ్లుగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, రాష్ట్రస్థాయిలో పనిచేసే అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు



రామకృష్ణాపూర్,ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను రాజకీయంగా ఉపయోగించుకోవాలని బీఆర్ఎస్ చూస్తోందని క్యాతనపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. క్యాతనపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాలిటెక్నిక్ విద్యలో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ప్రవేశపెట్టడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఏఐ, రోబోటిక్స్, ఆటోమేషన్ వంటి రంగాల్లో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించి బీఆర్ఎస్ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. డిప్లొమా విద్యార్థులకు బీటెక్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ అవకాశం కొనసాగుతుందని, విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాలోని తప్పుడు ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, ఫిట్‌నెస్ పోలీసు శాఖకు మూలాధారం



నిర్మల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిర్మల్ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వివిధ సబ్‌డివిజన్లు, సర్కిళ్ల పరిధిలోని పోలీసు సిబ్బందికి శనివారం వీక్లీ పరేడ్ నిర్వహించారు. నిర్మల్ రూరల్, ఖైసా టౌన్, ఖానాపూర్ పోలీస్‌స్టేషన్లలో నిర్వహించిన పరేడ్‌లో అధికారులు డ్రిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వీక్లీ పరేడ్ ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సమన్వయం పెంపొందుతాయని తెలిపారు. విధినిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యమన్నారు. పోలీసులు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ఆరోగ్య, వ్యక్తిగత లేదా విధులకు సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు, ఏఎస్పీ, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. వీక్లీ పరేడ్‌లో ఏఆర్, డిసిఆర్.బి, ఐటి కోర్, ఎస్.బి, పిసీఆర్, షీటీమ్, భరోసా తదితర విభాగాల సిబ్బంది కూడా పాల్గొని పరేడ్, డ్రిల్ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, ఆగస్టు : 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)



ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కదాన్ని అనుమానాస్పదంగా పరిశీలించి నిర్ధారించుకున్న తర్వాతనే ముందుకు కొనసాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తతో వ్యవహరించిన వారు సైబర్ నేరాలకు గురి కాకుండా ఉంటారని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ వారం సైబర్ నేరాలకు సంబంధించి 32 ఫిర్యాదులు వచ్చినట్లు, ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక నేరాలలో 1930 ను వినియోగించాలని సైబర్ క్రైమ్ ఫిర్యాదులను త్వరితగతన నమోదు చేసిన వారికి డబ్బు తిరిగి వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన



నిజామాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్‌కుమార్, స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : పోలీస్ కమిషనర్

: పట్టణమైనా, హైవే అయినా ప్రమాదం ఎక్కడైనా జరిగే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ అన్నారు. సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన మాడిఫైడ్ సైలెన్సర్‌లను రోడ్డు రోలర్‌తో తొక్కించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపవద్దని సూచించారు. చట్టవిరుద్ధంగా సైలెన్సర్‌లను బిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీ : మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



ఆదిలాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
దివ్యాంగుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఉట్నూరులోని కేబీ కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో స్వయం ఆధారంగా జీవించేందుకు ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోందని మంత్రి తెలిపారు. అనంతరం రూ.30.68 లక్షల విలువైన 26 సహాయ ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల బంద్‌ను జయప్రదం చేయాలి

-- సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్
నిర్మల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్ నిర్వహించనున్నట్లు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ తెలిపారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం అందించాలని, ఆటో మీటర్ చార్జీలు పెంచాలని, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి యాప్ సంస్థల అధిక కమీషన్లకు అడ్డుకట్ట వేసి, ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ యాప్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే నిరవధిక బంద్‌ను



విజయవంతం చేయాలని సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనతా గ్యారేజ్ యూనియన్ అధ్యక్షుడు, సయ్యద్ ఇసాక్, కార్యదర్శి సైపుల్ ఖాన్, కోశాధికారి వాజత్, ఉపాధ్యక్షులు యూనివరర్స్, విట్టల్,సాగర్, ముజ్జు, ఇతరులు పాల్గొన్నారు,

సోదర భావంతో మెలిగితే గొడవలకు తావుండదు

-- హైకోర్టు న్యాయమూర్తి నాగేష్ భీమపాక
మందమర్రి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ సోదరభావంతో మెలిగితే గొడవలకు, కేసులకు తావుండదని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నాగేష్ భీమపాక అన్నారు. మందమర్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి--కమ్--జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. చిన్న విషయాలను పట్టించుకోకుండా ప్రశాంతంగా జీవించాలని, కోర్టుల్లో కేసుల వాయిదాలను తగ్గించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి





చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ నూతన కోర్టులతో కేసుల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు ఏ.వీరయ్య, శారదాదేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు న్యాయ మూర్తి మందుమర్రి కోర్ట్ ఇంచార్జి నిరోషా,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు, ఏరియా జి ఎం రాధకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **హైదరాబాద్ తరహాలో నిజామాబాద్ లోను ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థల పరిశీలన**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

నిజామాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలో శనివారం మంత్రి పలు ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. నాగారంలోని నిర్మితి కేంద్రం వద్ద ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పాములబస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలిసి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐడీఓసీ సమీపంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయాన్ని పరిశీలించిన మంత్రి పెండింగ్ పనులను త్వరగా



పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి భవనాలను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

400 మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు
రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో 300 మందికి ఇళ్లు అందిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పట్టణాల్లో స్థలాలు లేని పేదల కోసం హైదరాబాద్ తరహాలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతిరెడ్డి, మేయర్ ఉమారాణి, కలెక్టర్ భవేష్ మిశ్రా, హౌసింగ్ ఎండీ గౌతమ్, నుడా చైర్మన్ కేశవేణు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల టవర్లు నిర్మించాలి

ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో స్థలం లేని పేదలకు హైదరాబాద్ తరహాలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల టవర్లు నిర్మించి అందించాలని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కోరారు. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ స్థలాల్లో టవర్లు నిర్మించి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందించాలని కోరారు. ఇళ్ల సమస్యపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లినట్లు



తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సెన్సస్ హ్యాండ్‌బుక్‌కు శాఖల వివరాలు గడువులోగా సమర్పించాలి

-- అదనపు కలెక్టర్లు
నిర్మల్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
సెన్సస్ హ్యాండ్‌బుక్ తయారీకి సంబంధించి శాఖల వారీగా పూర్తి, కచ్చితమైన వివరాలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రణాళిక శాఖ నిర్దేశించిన నమూనా ప్రకారం క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించాలని సూచించారు. గణాంకాల్లో తప్పులు, సమాచారం పునరావృతం కాకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ వివరాలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, సిపివో గంగారెడ్డి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకుని విజయం సాధించాలి : వక్తల పిలుపు



నిజామాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)
ముబారక్ నగర్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ సొసైటీ పాఠశాలలో రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి 157వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఎ. ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించాలని ముఖ్య అతిథి ఎల్. భూపతిరెడ్డి, గౌరవ అతిథి కాటపల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్టీ చైర్మన్ ఎస్. నవీన్‌రెడ్డి, కార్యదర్శి జి. వెంకటరమణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

హెచ్ఐవీ/ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

-- కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):
హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్-2026'లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన బైక్ అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా గర్భిణులు, క్షయ అనుమానితులకు పరీక్షలు చేయాలని ఆదేశించారు. హెచ్ఐవీ పాజిటివ్ కేసుల్లో వివరాలు గోప్యంగా ఉంచి ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా ఉచిత చికిత్స అందించాలని సూచించారు. ప్రజలు 1097 హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాధన, డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నాగరాజు, ఐసీటీసీ కౌన్సెలర్లు, పీహెచ్‌సీల వైద్యులు, వైద్య సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సీఐ ఎం. రవీందర్



పటాన్‌చెరు, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):
ప్రజలు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పటాన్‌చెరు సీఐ ఎం. రవీందర్ సూచించారు. పటాన్‌చెరు మైత్రి గ్రౌండ్‌లో శనివారం పోలీసుల ఆధ్వర్యంలో వాకర్స్‌కు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్, బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించే ముందు వాటి నిజస్వరూపాన్ని నిర్ధారించుకోవాలన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మహిళల డబుల్స్‌లో త్రిసా, గాయత్రి సంచలనం..



చరిత్రాత్మక పతకం ఖరారు..!

న్యూఢిల్లీ: బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత అమ్మాయిలు పతకం ఖరారు చేశారు. మహిళల డబుల్స్‌లో సంచలన ఆటతో దూసుకెళ్తున్న గాయత్రి గోపిచంద్, త్రీసా జాలీ ద్వయం 15 ఏళ్ల నిరీక్షణకు తెరదించింది. 16వ రౌండ్‌లో ఏడో సీడ్‌కు షాకిచ్చిన ఈ ద్వయం.. ఈసారి 32 వ రౌండ్‌లో నాలుగో సీడ్‌పై సంచలన విజయం సాధించింది. క్వార్టర్ ఫైనల్లో ఫాన్ -- ఫూంగ్ షు గ్జియాన్(చైనా)ను చిత్తు చేసింది. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో తొలి సెట్‌ను 16-21తో కోల్పోయినా ఒత్తిడికి లోనవ్వని భారత ద్వయం రెండో సెట్‌ను 21-15తో గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ చైనా జోడీకి చెక్ పెడుతూ 21-13తో మ్యాచ్‌ను ముగించింది గాయత్రి, త్రిసా జంట. తద్వారా.. అశ్విని పొన్నప్ప, గుత్తా జ్వాల అనంతరం.. మహిళల డబుల్స్‌లో పతకం ఖాయం చేసిన రెండో జంటగా వీరు రికార్డు నెలకొల్పారు. 2011లో జ్వాల, అశ్వినిలు కాంస్యం సాధించారు.

అడుగుపెట్టడం ద్వారా దేశానికి చరిత్రాత్మక పతకం అందించనుందీ జంట.

బ్యాడ్మింటన్ వరల్డ్‌కప్‌లో భారత అమ్మాయిలు చరిత్రాత్మక పతకం అందించారు. పీవీ సింధు విఫలమైనా మేమున్నాం అని చాటుతూ.. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్, త్రిసా జాలీలు 15 ఏళ్ల కరువు తీర్చారు. 16వ రౌండ్‌లో ఏడో సీడ్‌ను ఇంటికి పంపిన ఈ జంట.. శుక్రవారం నాలుగో సీడ్ జియా యీ

క్రికెట్‌కు వీడ్కోలు పలికిన యాషెస్ విజేత..!



లండన్: ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ కేట్ క్రాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. నిరుడు ఇంగ్లండ్ వేల్స్ బోర్డు కాంట్రాక్ట్ చేజార్చుకున్న కేట్.. 34 ఏళ్ల వయసులో ప్రొఫెషనల్ ఆటకు సైతం అల్విదా చెప్పేసింది. ల్యాంక్షైర్ జట్టు తరఫున దేశవాళీ సీజన్ ఆడిన ఈ పొడగరి పేసర్ సీజన్ ముగియడమే ఆలస్యం రిటైర్మెంట్ వార్తను ప్రకటించింది. అంతర్జాతీయంగా ఇంగండ్‌కు, దేశవాళీలో ల్యాంక్షైర్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన కేట్ క్రాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. 13 ఏళ్లకే ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడిన కేట్.. పేస్ బౌలర్‌గా 2013లో ఇంగ్లండ్ జట్టుకు ఎంపికైంది. అరంగేట్రం చేసిన కొన్ని నెలలకే యాషెస్ సిరీస్ విజయంలో కీలకమైంది స్పీడ్‌స్టర్. 2014 పెర్త్ టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో (3-35) మూడేసి వికెట్లు తీసిన కేట్ ఆస్ట్రేలియా ఓటమికి కారణమైంది. అనంతరం.. ఇంగ్లండ్ బోర్డు ఆమెతో పాటు 18 మందికి తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ ఇచ్చింది.

దాదాపు పదేళ్లకు పైగా సాగింది కేట్ క్రాస్ అంతర్జాతీయ కెరీర్. అయితే.. నిరుడు సెంట్రల్ కాంట్రాక్ట్‌తో పాటు జాతీయ జట్టులో చోటూ కోల్పోయిన తను.. 2026లో ల్యాంక్షైర్‌తో ఏడాది కాలానికి ఒప్పందం చేసుకుంది. అయితే.. అనూహ్యంగా సీజన్ ముగియడంతో పూర్తిగా ఆట నుంచి వైదొలుగుతున్నానని వెల్లడించింది.

'ఇన్నిరోజులు నాకు మద్దతగా నిలిచిన కుటుంబం, స్నేహితులకు, సహచరులకు ధన్యవాదాలు. సుదీర్ఘ కెరీర్లో ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూశా. కష్ట సమయాల్లో అండగా ఉన్న కోచ్‌లకు కృతజ్ఞతలు. నా కెరీర్ ఆసాంతం ల్యాంక్షైర్ అందించిన మద్దతు మరువలేను' అని కేట్ పేర్కొంది. ఇంగ్లండ్ తరఫున మూడు ఫార్మాట్లలో 102 మ్యాచులు ఆడిన కేట్ 140 వికెట్లు తీసింది.

కొలంబో టెస్టులో కుల్దీప్‌ను ఆడించాలి..

అతడొక మ్యాచ్ విన్నర్..!



శ్రీలంక: శ్రీలంక పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో టెస్టుకు పక్కాగా సిద్ధమవుతోంది. అరంగేట్రం మ్యాచ్‌లోనే 10 వికెట్లతో రాణించిన మానవ్ సుతార్ తన స్థానాన్ని పదిలం చేసుకోగా.. సీనియర్ కుల్దీప్ యాదవ్ ఎంపికపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. గాలే టెస్టులో విఫలమైన అతడిని పక్కన పెట్టేసి.. 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌ను కొలంబో టెస్టులో ఆడించనున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే మాత్రం కుల్దీప్‌ను వెనకేసుకొచ్చాడు.

గాలే టెస్టులో కుల్దీప్ యాదవ్ ఏమాత్రం ప్రభావం చూపలేదు. 25 ఓవర్లలో 103 పరుగులిచ్చి ఒకటే వికెట్ తీయడంతో కొలంబో టెస్టుకు అతడిని బెంచ్‌పై కూర్చోబెడతారని కథనాలు వచ్చాయి. అయితే.. అనుభవజ్ఞుడైన కుల్దీప్ పుంజుకుంటాడని, అతడొక మ్యాచ్ విన్నర్ అని స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే అంటున్నాడు.

'కుల్దీప్ గొప్పగా బౌలింగ్ చేస్తున్నాడు. గాలేలో మాత్రం అతడు ప్రభావం చూపలేకపోయాడు. అతడు భిన్నమైన పాత్ర పోషించాల్సింది. నా దృష్టిలో అతడు ఎల్లప్పుడూ మ్యాచ్ విజేతనే. అయితే.. గాలేలో కొకాబుర్ర బంతి పాతబడిన తర్వాత ఫింగర్ స్పిన్నర్ల మాదిరిగా.. ఈ మణికట్టు స్పిన్నర్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టలేకపోయాడు. అందుకని ఒక్క మ్యాచ్‌లోనే అతడిని తక్కువ అంచనా వేయొద్దు. కొలంబో టెస్టులోకుల్దీప్ కచ్చితంగా వికెట్లు తీస్తాడు' అని బహుతులే వెల్లడించాడు.

గాలే టెస్టులో భారీ విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశల్నీ సజీవంగా ఉంచుకున్న భారత జట్టు.. సిరీస్‌పై కన్నేసింది. ఆగస్టు 23న కొలంబోలో గెలిస్తే.. టీమిండియా డబ్ల్యూటీసీలో ముందంజ వేస్తుంది. ఇక సరాన్ష్ జైన్ విషయానికొస్తే.. గాయపడిన వాషింగ్టన్ సుందర్ స్థానంలో టెస్టు స్క్వాడ్‌లోకి వచ్చాడు. దేశవాళీలో మధ్యప్రదేశ్ తరఫున రాణిస్తున్న అతడికీ అవకాశం ఇవ్వాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. జైన్‌ను ఆడించాలనుకుంటే తుది జట్టు నుంచి కుల్దీప్ యాదవ్‌ను తప్పించాల్సి వస్తుంది.



బిజినెస్ Business

ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..

24,252 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ
3.11 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
20.15 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
ట్రెంట్, మారుతీ సుజుకీ ఇండియా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్లకు నష్టాలు
ఎఫ్ఎంసీజీ, ఆటో, ఐటీ రంగాల షేర్లలో నష్టాలు
రాణించిన మెటల్, ప్రైవేట్ బ్యాంక్ షేర్లు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం దాదాపు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు, బాండ్ ఈల్డ్స్ పెరగడం, ముడిచమురు ధరల్లో పెరుగుదల ఇన్వెస్టర్లను అప్రమత్తం చేశాయి. అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి.

సెన్సెక్స్ 3.11 పాయింట్లు పెరిగి 77,540.83 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 20.15 పాయింట్లు లాభపడి 24,252.00 వద్ద ముగిసింది. నిఫ్టీ 0.08 శాతం పెరిగింది.

నిఫ్టీకి 24,000-24,200 స్థాయి కీలక మద్దతుగా ఉంటుందని మార్కెట్ నిపుణులు తెలిపారు. పైస్థాయిలో 24,300-24,400 మధ్య నిరోధం ఉందని చెప్పారు. ఈ స్థాయిని దాటితే నిఫ్టీ 24,500-24,600 వరకు పుంజుకునే అవకాశం ఉందని అంచనా వేశారు.

ప్రధానంగా నష్టపోయిన షేర్లలో ట్రెంట్, మారుతీ సుజుకీ ఇండియా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఉన్నాయి. మరోవైపు విస్తృత మార్కెట్‌లో కొంత ఉత్సాహం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.1 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.69 శాతం లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ, ఆటో, ఐటీ సూచీలు వెనుకబడ్డాయి. మెటల్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు మెరుగ్గా రాణించాయి.

ఉద్యోగులపై ఎలాంటి నిఘా లేదు..

కేవలం నెట్‌వర్క్ పనితీరు పర్యవేక్షణే: టీసీఎస్
ఉద్యోగుల ల్యాప్‌టాప్‌లపై నిఘా పెడుతున్నామన్న ఆరోపణలను ఖండించిన టీసీఎస్
వ్యక్తిగత కార్యకలాపాలను తాము ట్రాక్ చేయడం లేదని స్పష్టీకరణ
నెట్‌వర్క్ భద్రత, పనితీరును మెరుగుపరిచేందుకే టూల్స్ వాడుతున్నట్లు వెల్లడి
ఇది వ్యక్తిగత నిఘా కాదని, మ్యాక్రో-లెవల్ నెట్‌వర్క్ పర్యవేక్షణ మాత్రమేనని వివరణ
ఉద్యోగుల గోప్యతకు తాము పూర్తి గౌరవం ఇస్తామని భరోసా ఇచ్చిన సంస్థ

TATA CONSULTANCY SERVICES

న్యూఢిల్లీ: దేశంలోని అతిపెద్ద ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), తమ ఉద్యోగులపై నిఘా పెడుతోందంటూ వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించింది. కంపెనీ అందించిన ల్యాప్‌టాప్‌ల ద్వారా ఉద్యోగుల వ్యక్తిగత కార్యకలాపాలను ట్రాక్ చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని స్పష్టం చేసింది. తాము ఉపయోగిస్తున్న టూల్స్ కేవలం నెట్‌వర్క్ పనితీరును స్థూల స్థాయిలో (మ్యాక్రో-లెవల్) పర్యవేక్షించేందుకేనని, వ్యక్తిగత నిఘా కోసం కాదని స్పష్టం చేసింది.

ఈ అంశంపై టీసీఎస్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ఉద్యోగులపై నిఘాకు సంబంధించి వస్తున్న కథనాలు నిరాధారమైనవి, అవాస్తవమైనవి. టీసీఎస్ ఎప్పుడూ ల్యాప్‌టాప్‌లలో ఉద్యోగుల వ్యక్తిగత కార్యకలాపాలను ట్రాక్ చేయదు. వారి గోప్యతకు మేము అత్యంత గౌరవం ఇస్తాము. మా ఉద్యోగులకు మెరుగైన భద్రత, లభ్యత, యూజర్ అనుభవాన్ని అందించే లక్ష్యంతోనే నెట్‌వర్క్ పనితీరును పర్యవేక్షించడానికి కొన్ని టూల్స్‌ను ఉపయోగిస్తున్నాం" అని ఆ ప్రకటనలో వివరించింది.

టీసీఎస్ తమ ఉద్యోగుల కోసం 'డిజిటల్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ మానిటరింగ్' అనే టూల్‌ను ఉపయోగిస్తోందని, దీని ద్వారా వారు ఏయే అప్లికేషన్లు వాడుతున్నారు, వాటిపై ఎంత సమయం గడుపుతున్నారు వంటి వివరాలను సేకరిస్తోందని ఇటీవల కొన్ని మీడియా కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే టీసీఎస్ ఈ వివరణ ఇచ్చింది.

వాస్తవానికి ఐటీ రంగంలో సైబర్ సెక్యూరిటీ, డివైజ్ మేనేజ్‌మెంట్, సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి టూల్స్‌ను ఉపయోగించడం సాధారణమే. అయితే, సేకరించిన డేటాను నెట్‌వర్క్ పనితీరు విశ్లేషణకు వాడుతున్నారా? లేక ఉద్యోగుల పనితీరును అంచనా వేయడానికి వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారా? అనే దానిపైనే ప్రధాన వ్యత్యాసం ఆధారపడి ఉంటుంది.

దాదాపు 6 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్న టీసీఎస్, తాము కేవలం నెట్‌వర్క్ మొత్తం పనితీరుపైనే దృష్టి పెడతామని, వ్యక్తిగత కార్యకలాపాల ట్రాకింగ్‌పై కాదని స్పష్టం చేసింది. ఐటీ కంపెనీలలో వర్క్‌ప్లేస్ మానిటరింగ్‌పై విస్తృతంగా చర్చ జరుగుతున్న తరుణంలో టీసీఎస్ ఈ క్లారిటీ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఆండ్రాయిడ్ ఆటో యూజర్లకు గుడ్‌న్యూస్..

కనెక్షన్ సమస్యకు గూగుల్ చెక్!
17.4 వెర్షన్‌లో అందుబాటులోకి కొత్త అప్‌డేట్
డిస్‌కనెక్షన్, స్క్రీన్ ఫ్రీజ్ సమస్యలు పరిష్కారం
17.1 వెర్షన్ తర్వాత సమస్యలు మొదలు
17.2 వెర్షన్‌లోనూ కొనసాగిన సమస్య
కొందరికి మూడు నిమిషాలకోసారి కనెక్షన్ కట్



న్యూఢిల్లీ: ఆండ్రాయిడ్ ఆటోలో తరచూ కనెక్షన్ కట్ అవుతున్న సమస్యకు గూగుల్ పరిష్కారం చూపించింది. కొత్త అప్‌డేట్‌ను విడుదల చేసింది. తాజా వెర్షన్‌కు అప్‌డేట్ చేస్తే సమస్య పరిష్కారమవుతుందని కంపెనీ తెలిపింది.

ఈ ఏడాది మేలో జరిగిన ఆండ్రాయిడ్ షో ఐ/ఓ ఎడిషన్‌లో గూగుల్ ఆండ్రాయిడ్ ఆటోలో భారీ మార్పులను ప్రకటించింది. కొత్త డిజైన్‌తో పాటు జెమినీ ఫీచర్లు, యూట్యూబ్ వీడియోలు చూసే అవకాశం, మెటీరియల్ 3 ఎక్స్‌ప్రెసివ్ డిజైన్‌ను తీసుకొచ్చింది.

అయితే కొత్త అప్‌డేట్ తర్వాత సమస్యలు మొదలయ్యాయి. ముఖ్యంగా 17.1 వెర్షన్ వచ్చిన తర్వాత పలువురు యూజర్లు కనెక్షన్ సమస్యలను గుర్తించారు. ఫోన్ నుంచి ఆండ్రాయిడ్ ఆటో పదేపదే డిస్‌కనెక్ట్ అవుతోందని ఫిర్యాదు చేశారు.

తాజాగా గూగుల్ కొత్త ఫర్మ్‌వేర్ అప్‌డేట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆండ్రాయిడ్ ఆటో కమ్యూనిటీ స్పెషలిస్ట్ వెంకటేశ్ ఈ విషయాన్ని సపోర్ట్ పేజీలో వెల్లడించారు. కనెక్షన్ కట్ అవడంతో పాటు కొన్ని సందర్భాల్లో ఆండ్రాయిడ్ ఆటో స్క్రీన్ పూర్తిగా ఫ్రీజ్ అయ్యే సమస్య కూడా తాజా వెర్షన్‌తో పరిష్కారమవుతుందని తెలిపారు.

యూజర్లు తమ ఆండ్రాయిడ్ ఆటో యాప్‌ను 17.4 లేదా అంతకంటే కొత్త వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

ఈ సమస్య 17.1 వెర్షన్‌తో మొదలైంది. 17.2 వెర్షన్ వచ్చిన తర్వాత కూడా కొందరికి ఇబ్బందులు కొనసాగాయి. జులై 10న ఓ యూజర్ సపోర్ట్ ఫోరమ్‌లో తన సమస్యను వివరించాడు. ప్రతి ఐదు నిమిషాలకు కనెక్షన్ కట్ అవుతోందని తెలిపాడు. కారు బ్రాండ్, ఫోన్ మోడల్‌తో సంబంధం లేకుండా సమస్య ఎదురవుతోందని పలువురు యూజర్లు చెప్పారు.

మరో యూజర్ అయితే మూడు నిమిషాలకోసారి కనెక్షన్ పోతుందని పేర్కొన్నాడు. ముందుగా ఆడియో ఆగిపోతుందని, ఆ తర్వాత కొన్ని సెకన్లకు ఆండ్రాయిడ్ ఆటో స్క్రీన్ ఫ్రీజ్ అవుతుందని వివరించాడు. అనంతరం వైర్‌లెస్ కనెక్షన్ రిసీవర్ ఆండ్రాయిడ్ ఆటో సెషన్‌ను మళ్లీ ప్రారంభించేదని తెలిపాడు. ఫోన్ రీస్టార్ట్ చేసినా సమస్య పరిష్కారం కాలేదని చెప్పాడు.



'మూకుతి అమ్మన్ 2'లో విలన్‌గా రెజీనా..

రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో క్రేజీ సీక్వెల్!

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'మూకుతి అమ్మన్ 2' ఒకటి. 2020లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న దైవభక్తి, ఫాంటసీ అంశాలతో తెరకెక్కిన 'మూకుతి అమ్మన్' సినిమాకు ఇది సీక్వెల్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తొలి భాగానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, రెండో భాగాన్ని ప్రముఖ నటుడు, దర్శకుడు సుందర్ సి తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ భారీ చిత్రంలో ప్రముఖ నటి రెజీనా కసాండ్రా కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు, ఆమె ఈ సినిమాలో ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

ఈ పాత్ర కోసం దర్శకుడు సుందర్ సి ప్రత్యేకంగా ఓ శక్తివంతమైన క్యారెక్టర్‌ను డిజైన్ చేసినట్లు సమాచారం. రెజీనాను ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని విధంగా, సరికొత్త లుక్‌లో ఈ సినిమాలో చూపించనున్నారట. నయనతారకు దీటుగా సాగే ఈ పాత్ర కథలో అత్యంత కీలకంగా ఉండబోతుందని టాక్. దీంతో 'మూకుతి అమ్మన్ 2'లో నయనతార వర్సెస్ రెజీనా పోరాటం ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. ఈ సినిమాను ప్రముఖ తమిళ నిర్మాత డాక్టర్ ఇషారి కె. గణేష్ తన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 'మూకుతి అమ్మన్ 2'ను రూ.100 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. తొలి భాగంతో పోలిస్తే రెండో భాగంలో విజువల్ ఎఫెక్ట్స్, ఫాంటసీ అంశాలు, యాక్షన్ సన్నివేశాలను మరింత భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. సుందర్ సి ఇప్పటికే 'అరణ్మనై' హారర్-కామెడీ ఫ్రాంచైజ్‌తో భారీ విజయాలు అందుకున్నారు. ఫాంటసీ, హారర్, కామెడీ, విజువల్ ఎలిమెంట్స్‌ను ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించడంలో ఆయనకు మంచి అనుభవం ఉంది. ఇప్పుడు 'మూకుతి అమ్మన్ 2'ను కూడా అదే స్థాయిలో భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. థియేట్రికల్ విడుదల తర్వాత స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక జియోహాట్‌స్టార్ భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. సినిమా ఫుటేజ్ చూసిన తర్వాతే ఈ డీల్ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఓటీటీ ఒప్పందానికి సంబంధించిన ఆర్థిక వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయినప్పటికీ, సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కులకు ఇంతటి క్రేజ్ రావడం 'మూకుతి అమ్మన్ 2'పై ఉన్న అంచనాలకు నిదర్శనంగా భావిస్తున్నారు.

వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ



టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

ఇరుముడి ఎమోషనల్ డ్రామా



రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

నటి షావుకారు జానకి మృతి

వయోసంబంధ అస్వస్థతతో కన్నుమూత

షావుకారు సినిమాతో పేరు స్థిరం



తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.



ఆదిత్యరాయ్ మూవీలో

భాగ్యశ్రీ భోర్సే

వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది.

హాయ్ చిత్రం

ట్రైలర్ విడుదల

లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురు కావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com